ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
సంక్షిప్తి

భాషా మరియు సాంస్కృతిక శాఖ - సంక్రాంతి సంబరాలు - 2016 - గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ది.12-01-2016 మరియు 13-01-2016 న సంక్రాంతి సంబరాలు నిర్వహించుట - ఉత్తర్వులు జారీ

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య. తేది. -01-2016

1) సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారి లేఖ సంఖ్య ఎ2/922/2015, తేది.22-12-2015, తేది.31-12-2015.

2) ఆర్థిక శాఖ వారి జి.ఓ.ఆర్.టి.సంఖ్య. 30, తేది. 11.01.2016.

ఉత్తర్వులు:

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారి ప్రతిపాదనలు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట సంక్రాంతి పర్వ దినమును రాష్ట్ర పండుగగా ది.12-01-2016 మరియు 13-01-2016 న జరుపుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది. ఈ సంబరాలు గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించతలపెట్టినారు.

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించుట:

2. ఆయా జిల్లాల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబిచేలా సంప్రదాయ గ్రామీణ ఆటలు, క్రీడలతో పాటు స్థానిక కళాకారులతో కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేసి, గంగిరెద్దులు, హరిదాసులు, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువులు మొదలగు ప్రదర్శనలు నిర్వహించవలెను. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులను, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులను, మున్సిపల్ కార్పోరేటర్‌లను / కౌన్సిలర్‌లను ఆహ్వానించి ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించవలెను.

3. **ఈ క్రింద సూచించిన అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వవలెను.**

- 1. ముగ్గుల పోటీలు, 2. వంటల పోటీలు, 3. కబాడీ మరియు ఇతర గ్రామీణ ఆటల పోటీలు, 4. పంటల, పశువుల ప్రదర్శన మరియు పోటీలు, 5. గాలిపటాలు ఎగురవేయటం, 6. స్మార్ట్ వార్డు, స్మార్ట్ విలేజ్ పోటీలు 7) 5కె మరియు 10కె పరుగు పందెములు నిర్వహించవలెను.
- జిల్లా స్థాయిలో అన్ని శాఖలు వారి వారి ఆధీనంలో ఉన్న అధికారులందరూ ఈ సంబరాలలో పాల్గొని జయప్రదం చేయవలెను.

4. **సంక్రాంతి సంబరాలు నిర్వహించుటకు గాను ఈ క్రింది విధంగా నిధులు మంజూరు చేయబడుచున్నవి.**

1. ప్రతి జిల్లాకు రూ.1.00 కోటి చొప్పున 13 జిల్లాలకు	:	**రూ.13,00,00,000/-**
2. ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం	:	**రూ.2,00,000/-**
		రూ.13,02,00,000/-

5. ప్రతి శిల్పారామంలోను అనగా తిరుపతి, కడప, విశాఖపట్టణం, పుట్టపర్తిలో సంక్రాంతి సంబరాలు నిర్వహించవలెను. జిల్లా కలెక్టర్లు మరియు జిల్లాల సాంస్కృతిక మండళ్ళ చైర్మన్‌లు తగిన చర్యలు చేపట్టవలెనని కోరడమైనది.

6. ఈ సంబంధత ఖర్చును క్రింద తెలిపిన ఖాతా నుండి భరించవచ్చును.

"2205 కళలు, సంస్కృతి - యమ్.హెచ్.001- నిర్దేశ నిర్వహణ - జి.హెచ్ (11) - సాధారణ రాష్ట్ర ప్రణాళిక - యస్.హెచ్ (01) ప్రధాన కార్య స్థానము - సాంస్కృతిక శాఖ డైరక్టరేటు - 500 ఇతర చార్జీలు - 503 - ఇతర ఖర్చులు.

త్రిప్పి చూడుడు.....2

7. సంక్రాంతి సంబరాలు నిర్వహించుటకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్క జిల్లాకు రూ.1.00 కోటి చొప్పున ఏ.సి. బిల్లుపై డ్రా చేసి పి.డి.ఎకౌంట్ ద్వారా ఖర్చు భరించుటకు, సంచాలకులు, సంస్కృతిక శాఖను రూ.2.00 లక్షలు ఏ.సి. బిల్లుపై డ్రా చేసి ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘమునకు చెల్లించుటకు ఉత్తర్వులు జారీ చేయడమైనది. ఈ నిధులకు సంబంధించిన డి.సి.బిల్లులను సంబంధింత ట్రెజరీ అధికారులకు సమర్పించి యు.సి.లను ఒక నెలరోజులలో సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారికి సమర్పించుటకై నిర్దేశించటమైనది.

8. ఈ మొత్తంను డ్రా చేయుటకు ఖజానా నియంత్రణ మరియు క్వార్టర్లీ రెగ్యులేషన్స్ ఉత్తర్వులునుండి మినహాయింపు పొందడమైనది. ఈ ఉత్తర్వులు ఆర్థిక శాఖ వారి బి.ఆర్.ఓ, జి.ఓ.ఆర్.టి.సంఖ్య. 30, తేది. 11.01.2016 ద్వారా జారీ చేయడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

నీరభ్ కుమార్ ప్రసాద్
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

అన్ని జిల్లాల కలెక్టర్లకు,
ప్రతులు :
అన్ని శాఖాధిపతులకు,
అన్ని ప్రభుత్వ శాఖల మంత్రివర్యుల అంతరంగిక కార్యదర్శులకు,
ముఖ్యమంత్రి గారి సంయుక్త కార్యదర్శి గారికి
గవర్నరు గారి ముఖ్య కార్యదర్శికి,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి అంతరంగిక కార్యదర్శికి,
అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి
సంచాలకులు ఖజానా మరియు గణక శాఖ
ప్రభుత్వ కార్యదర్శి ఆర్థిక శాఖ వారి అంతరంగిక కార్యదర్శికి,
పి.ఎ.ఓ హైద్రాబాద్.
ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం, హైదరాబాద్

//ఉత్వర్వుల మేరకు జారీచేయడమైనది//

విభాగాధికారిణి